క్లుప్తంగా

ప్రజ్వల్‌ను అరెస్టు చేయాలి



నిరసన తెలుపుతున్న మహిళా నాయకురాళ్లు

సిరిసిల్లటౌన్: కర్ణాటక హాసన్ పార్లమెంట్ సభ్యుడు ప్రజ్వల్‌ను తక్షణమే అరెస్టు చేయాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత కోరారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ప్రజ్వల్ లైంగిక వేధింపులకు పాల్పడటం సభ్యసమాజం తలదించుకునేలా చేసిందని, సమగ్ర విచారణ జరిపి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలలని కోరారు. నాయకురాళ్లు లత, జ్యోతి, భారతి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక కళాకారులు

సిరిసిల్లటౌన్: తెలంగాణ సాంస్కృతిక కళాకారులు సోమవారం పట్టణంలో ఓటుహక్కు వినియోగంపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. కార్మికవాడల్లో తిరుగుతూ..ప్రధాన కూడళ్లలో ఆటపాటలతో ఓటుస్వామ్యంపై వివరించారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూయ విధిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎడ్మల శ్రీధర్‌రెడ్డి, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థిని గెలిపించాలి

కోనరావుపేట: కరీంనగర్ పార్లమెంట్ బీఎస్పీ అభ్యర్థి మారంపల్లి మొగులయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు కుమ్మరి దేవదాస్ కోరారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఒకేతాటిపైకి వచ్చి బహుజన రాజ్యాన్ని సాధించాల్సిన అవసరం ఉందన్నారు. గత 75 సంవత్సరాలుగా కాంగ్రెస్ బీజేపీలు దేశాన్ని పాలిస్తున్నా ఎస్సీ, ఎస్టీ, బీసీల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు.

చక్రధర్ రెడ్డికి సన్మానం



సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్: మండలకేంద్రానికి చెందిన సింగిల్ విండో మాజీ చైర్మన్ కనమేని చక్రధర్‌రెడ్డికి కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ నియోజకవర్గ కోకన్వీనర్ బాధ్యతలు అప్పగించిన సందర్భంగా ఆయనను పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ముస్తాబాద్ సింగిల్ విండో చైర్మన్‌గా రైతులకు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా బాధ్యతలు అప్పగించిందని తెలిపారు. జెడ్పీటీసీ గుండం నర్సయ్య, ఎంపీటీసీ శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు గజ్జెలరాజు, దీటి నర్సింలు, అంజన్‌రావు, మెరుగు యాదగిరిగౌడ్, రాజిరెడ్డి, విజయ్‌రెడ్డి, నరేశ్, షాదుల్, రాజు, భాను తదితరులు పాల్గొన్నారు.

గోశాలకు గడ్డి అందజేత



వరిగడ్డిని అందిస్తున్న రైతులు

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లిలోని రాజన్న గోశాలకు గడ్డి వితరణ చేశారు. సోమవారం పలువురు రైతులు వరిగడ్డిని ఉచితంగా అందజేశారు.

నియామకం



నియామకపత్రం అందిస్తున్న నాయకులు

బోయినపల్లి: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని రత్నంపేటకు చెందిన గడ్డి మల్లేశంను నియమిస్తున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా గంధ్రతి శ్రీధర్‌ను నియమించినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్, దుబ్బాక రమేశ్, పెంట అజయ్, కాల్వ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' చోట.. పార్టీల బాట

- ఉపాధిహామీ పని స్థలాల్లో అన్ని పార్టీల ప్రచారం
- ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు
- జిల్లాలో 62,299 జాబ్ కార్డులు
- పనిచేస్తున్నవారు 32 వేలపైనే



దుండ్రపల్లిలో ఉపాధి కూలీల వద్ద ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోయినపల్లి: వేసవిలో ఎన్నికల ప్రచారం కోసం ఒకే చోట వందలమంది కనిపించేది ఉపాధిహామీ పనులు చేసే చోటే.. పనులు చేసే ప్రదేశం వద్ద రాజకీయ పార్టీల వారికి ఉపాధిహామీ కూలీలు అందుబాటులో ఉంటున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశాయి. వేసవిలో ఉదయం సాయంత్రం మాత్రమే ప్రచారం చేసేందుకు వీలవుతుంది. ఉదయం పూట గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేయాలంటే ఎక్కువమంది ఉపాధిహామీ కూలీ పనులకు వెళ్తున్నారు. దీంతో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు తమ ఉపాధిహామీ పనులు చేసే ప్రదేశాల్లో ప్రచారం చేస్తున్నారు.

జిల్లాలో 32వేలకు కూలీలు

జిల్లాలోని 12 మండలాల్లో 62,299 ఆక్టివ్ జాబ్ కార్డులు ఉన్నాయి. గ్రామాల్లో ఉపాధిహామీ పనులు ఊపందుకుంటున్నాయి. చెరువుల్లో ఫిష్ పాండ్స్, ఫారం పాండ్స్, చెరువులో మట్టి తీసే పనులు, కందకాలు, కాల్వలు తీయడం తదితర పనులు చేస్తున్నారు. నెల రోజులుగా ప్రతి రోజూ జిల్లాలో 30 నుంచి 32 వేల మంది ఉపాధిహామీ కూలీ పనులకు వెళ్తున్నారు. మూడు రోజులక్రితం జిల్లాలో 32,162 మంది ఉపాధిహామీ కార్మికులు పనులకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. బోయినపల్లి మండలంలోని 23 గ్రామాల్లో 4,273 జాబ్‌కార్డులు ఉండగా, ఇందులో 2,205 మంది పనులు చేస్తున్నారు.

మజ్జిగ ప్యాకెట్లతో బుజ్జగింపు

ఉపాధిహామీ పనులు చేసే కూలీల వద్దకు వెళ్తున్న రాజకీయపార్టీల నాయకులు వారి వెంట మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ తీసుకెళ్తున్నారు. కూలీలకు చల్లటి మజ్జిగ ప్యాకెట్లు ఇచ్చి తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని బుజ్జగిస్తున్నారు. పలు పార్టీల నాయకులు తమ అభ్యర్థి గెలిస్తే ఏమేం పనులు చేస్తారో వివరిస్తున్నారు. చివరికు వారు ఏ నిర్ణయం తీసుకుంటారు. ఎవరికి మద్దతు తెలుపుతారన్నది ఆసక్తిగా మారింది.

కేసీఆర్ రోడ్ షో స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

- 10న సిరిసిల్లకు బీఆర్‌ఎస్ అధినేత
- రోడ్ షో స్థలాన్ని పరిశీలించిన బీఆర్‌ఎస్ నాయకులు

సిరిసిల్ల: మాజీ సీఎం కేసీఆర్ ఈనెల 10న సిరిసిల్లలో రోడ్ షో నిర్వహించనున్నా రు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ సిరిసిల్లలో పాల్గొనే రోడ్ షో స్థలాన్ని సోమవారం రాత్రి బీఆర్‌ఎస్ నాయకులు పరిశీలించారు. పాత బస్టాండులోని నేతన్న చౌక్ వద్ద కేసీఆర్ రోడ్ షో నిర్వహించి ప్రసంగించనున్నారు. ఈ మేరకు రోడ్ షో జరిగే నేతన్నచౌక్‌ను జిల్లా బీఆర్‌ఎస్ నాయకులు పరిశీలించి ఏర్పాట్లపై చర్చించారు. కేసీఆర్ రోడ్ షోకు జిల్లావ్యాప్తంగా జనసమీకరణ చేయాలని భావిస్తున్నారు. ఇందుకు రోడ్‌షో జరిగే ప్రాంతాన్ని బీఆర్‌ఎస్ నాయకులు ఎంపిక చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, పార్టీ నాయకులు రామ్మోహన్, రాజు, మల్లారెడ్డి, కేటీఆర్ పీఏ మహేందర్‌రెడ్డి, సందీప్, శ్రీనివాస్, సాయి, రవిగౌడ్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతలు అవాస్తవాలు మానుకోవాలి



మాట్లాడుతున్న టోని

సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ నేతలు అబద్ధపు ప్రచారాలను మానుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాలుగం ప్రవీణ్ (టోని) ఆరోపించారు. సోమవారం సిరిసిల్లలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పాటును ఎమ్మెల్యే కేటీఆర్ వ్యతిరేకించారని, జిల్లా ఏర్పాటు ఉద్యమంలో అప్పటి అధికార పార్టీకి చెందిన నాయకులు పాల్గొనలేదన్నారు. ఇప్పుడు రాజకీయ పబ్బం కోసం జిల్లా ఎత్తివేయొద్దంటూ కాంగ్రెస్, సీఎం రేవంత్‌రెడ్డిపై వ్యతిరేక వాదనలు చేయడం హాస్యాస్పదమన్నారు. సిరిసిల్ల ఏర్పాటుకు అప్పట్లో సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా మద్దతు పలికారని ఇప్పుడు ఎందుకు తీసేస్తారో బీఆర్‌ఎస్ నేతలు గమనించాలన్నారు. ఓట్ల కోసం చేసున్న అవాస్తవాలను బీఆర్‌ఎస్ నేతలు మానుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు బైరి రాము, సోమిశెట్టి దశరథం, కంసాల మల్లేశం, లింగంపల్లి మధుకర్, పోకల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి



గంభీరావుపేట: మాట్లాడుతున్న రవీందర్‌రావు



తంగళ్లపల్లి: ఇల్లంతకుంటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గంభీరావుపేట: పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా బీఆర్‌ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు. మండలంలోని కోళ్లమద్ది, కొత్తపల్లి, శ్రీగాధ, రాజుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనవెంట ఎంపీపీ కరుణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, నాయకులు లక్ష్మణ్, సురేందర్ రెడ్డి, గౌసోద్దీన్, సంజీవ్, నర్సింలు, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలని జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజన్నపేటలో ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందించారు. మండల అధ్యక్షుడు కృష్ణహరి, నాయకులు పర్శరాములు గౌడ్, సందీప్, లక్ష్మణ్, హసన్, శ్రీనివాస్ రెడ్డి, కిషన్, వెంకటయ్య, శ్రీనివాస్, ద్యాప ఎల్లయ్య, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులు చూసి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని రజక సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్ అన్నారు. ముస్తాబాద్, పోతుగల్, గన్నెవారిపల్లెలో ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచులు గౌతంరావు, లక్ష్మి, నాయకులు బాపురావు, నర్సయ్య, పాల్గొన్నారు.

కోనరావుపేట: బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. కనగర్తిలో ఉపాధిహామీ పనుల వద్ద ప్రచారం నిర్వహించారు. బోయినపల్లి వినోద్‌కుమార్‌ను ఎంపీగా గెలిపించాలన్నారు. ఎంపీపీ చంద్రయ్యగౌడ్, ఎంపీటీసీ లక్ష్మి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ భూంరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పుట్ట గోపాల్, నాయకులు రమేశ్, పూర్వాని కిషన్ రెడ్డి, బత్తుల రవి, తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలోని దేశాయిపల్లి, బోయినపల్లి, మాన్వాడ తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ మండల నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, చెన్నాడి అమిత్‌కుమార్, మాజీ ఎంపీపీలు సత్తినేని భాగ్యలత, సత్తినేని మాధవ్, నాయకులు నిమ్మ శ్రీనివాస రెడ్డి, ఎమిరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం ఓగులాపూర్‌లోని ఉపాధిహామీ పనుల వద్ద జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంతో పాటు భూక్య తండా, రాశిగుట్ట తండాలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు భూక్య తులసీరాం ఆధ్వర్యంలో తండాలో ఇంటింటా ప్రచారం చేశారు. భూక్య రఘు, శివరామ్, రామవత్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించండి



ఎల్లారెడ్డిపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వెలిచాల రాజేందర్‌రావు కుటుంబ సభ్యులు



వేములవాడరూరల్: నాగాయపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ కో కన్వీనర్ కనమేని చక్రధర్‌రెడ్డి, జెడ్పీటీసీ గుండం నర్సయ్య అన్నారు. ముస్తాబాద్, గూడూరు, గూడెం, నామాపూర్‌లో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు కొండం రాజిరెడ్డి, మిర్యాల్‌కార్ శ్రీనివాస్, యాదగిరిగౌడ్, రాజు, బాల్‌రెడ్డి, అంజన్‌రావు, దీటి నర్సింలు, నర్సయ్య, రాజు, భాను, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నాగాయపల్లిలో కాంగ్రెస్ ఎస్సీసెల్ రూరల్ మండల అధ్యక్షుడు వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా రొండి రాజు ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. నాయకులు సల్ల సురేశ్, అచ్చ వినోద్, గోపు వంశీకృష్ణ, చింతపంటి సాయి, దయ్యాల ఆంజనేయులు, మాసం రాయ నర్సు, రొండి వెంకి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: కరీంగనర్ కాంగ్రెస్ ఎంపీగా వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కుటుంబ సభ్యులు మండలకేంద్రంలో ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు. గాంధీ రోడ్డునుంచి ఉన్నత పాఠశాల మీదుగా పాత బస్టాండ్ వరకు 200 మందితో కాంగ్రెస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, లింగంగౌడ్, గౌస్, బుచ్చాగౌడ్, నంది కిషన్, చెన్ని బాబు, పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంతో పాటు అడవిపదిరలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పెడుతనపల్లి చంద్రమౌళి, పని నర్సింగం అధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలను ఓట్లు అభ్యర్థించారు. సాయంత్రం మండలకేంద్రంలో ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు పని శివ రామకృష్ణ, బీసీసెల్ బోనాల శీను, ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు హరిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ పాటి దినకర్, కాంతయ్య, లెంకల లక్ష్మణ్, కుమార్, రాజేశం, అడవి పదిర గ్రామ సీనియర్ నాయకుడు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంతోపాటు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నేరెళ్ల నర్సింగం గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, మాజీసర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, నాయకులు అంకారపు మహేశ్, భాస్కర్ రెడ్డి, హన్మండ్లు, హమీద్, సలీం, నస్రీన్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న గాంధీబాబు

గంభీరావుపేట: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కో ఇన్‌చార్జి కొండూరు గాంధీబాబు అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం మాట్లాడారు. కాంగ్రెస్ రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రానున్న రోజుల్లో ధాన్యానికి బోనస్, రుణమాఫీ చేస్తుందన్నారు. గంభీరావుపేట, లింగన్నపేట గ్రామాల మధ్యమానేరు వాగుపై వంతెన నిర్మాణ జాప్యానికి బీఆర్‌ఎస్‌దే బాధ్యత అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో మండలశాఖ అధ్యక్షుడు హమీద్, బీసీసంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రా రెడ్డి, ఎంపీటీసీ నాగభూషణం, సింగిల్‌విండో డైరెక్టర్ రాజవీర్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

మండలకేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు సయ్యద్ సాధిక్‌తో పాటు మల్లారెడ్డిపేటకు చెందిన పలువురు నాయకులు రాజారాంరెడ్డి, మనోహర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి గాంధీబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మాలధారణతో ప్రశాంతత



మాలధరించిన భక్తులు

సిరిసిల్లటౌన్: మాలధారణతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీవైనగర్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు పుండరీకాచార్యులు అన్నారు. పలువురు భక్తులు సోమవారం బ్రహ్మంగారి మాలధారణ చేశారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిష్టంపల్లి, గాంధీ ఏరియాలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో లో వోల్టేజీ సమస్య చెక్ పడింది. మొన్నటి వరకు లో వోల్టేజీతో తరచూ గృహోపకరణాలు కాలిపోవడం, విద్యుత్ సరఫరాలో అంతరాయంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. దీనిపై మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాల్‌రాజ్‌యాదవ్ పలుసార్లు సెస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన సెస్ అధికారులు సోమవారం అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో లో వోల్టేజీ సమస్యతో పాటు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాకు లైన్ క్లియర్ అయింది. ఈ సందర్భంగా గ్రామస్తులు సెస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైద్యం వికటించి చిన్నారి మృతి

వేములవాడ: పట్టణంలోని మల్లారం రోడ్డులో గల ఓ నర్సింగ్ హోంలో బోయినపల్లి మండలం జగ్గారావుపల్లికి చెందిన నాలుగు నెలల చిన్నారి వైద్యం వికటించి మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. నాలుగు నెలల చిన్నారికి వాంతులు, విరేచనాలు అవుతుండడంతో సోమవారం మధ్యాహ్నం స్థానిక ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స అందిస్తుండగా చిన్నారి మరణించిందని, వైద్యం వికటించడంతో చిన్నారి ప్రాణాలు పోయాయని బంధువులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తిరగబడ్డారు. అయితే తర్వాత జరిగిన చర్చలతో వారు శాంతించినట్లు సమాచారం.



ట్రాఫిక్ తిప్పలు.. భక్తుల అవస్థలు

వేములవాడ : ఈనెల 8న ప్రధాని మోదీ వేములవాడకు రానుండగా పోలీసులు సోమవారం ఆంక్షలు విధించారు. దీంతో రాజన్నను దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల వాహనాలతో ఆలయం ముందు ట్రాఫిక్ జామ్‌తో ప్రజలు అవస్థలు పడ్డారు. పలుచోట్ల పోలీసులు రాకపోకలు నిలిపివేయడంతో ఎటు వెళ్లాలో తెలియక ఇబ్బందులు పడ్డారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వేములవాడ: వేములవాడలోని గీతా విద్యాలయంలో 2003–04 విద్యా సంవత్సరంలో చదివిన పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో గీతా విద్యాసంస్థల పూర్వపు అధినేత అయాచితుల రాంప్రసాద్ దంపతులను స్మరిస్తూ విద్యార్థులందరూ సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో గీతా విద్యాసంస్థల కరస్పాండెంట్ అయాచితుల జితేందర్‌రావు హాజరయ్యారు. డాక్టర్ నామాల ప్రదీప్, కోయినేని రాజేందర్, కోడం గంగాధర్, పిట్టల శ్రీనివాస్, వేణు, సంతోష్, రమణారెడ్డి, బాబు, శ్రీకర్, లక్ష్మణ్, అజయ్, దాదాపు వందమంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారితో కేకే మహేందర్ రెడ్డి

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు పనిచేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ ఒగ్గు రజితతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన వందమంది నాయకులు, ప్రజాప్రతినిధులు కేకే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులు, నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ఆయన మండలకేంద్రంలో ఇంటింటా ప్రచారం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గౌస్, లింగంగౌడ్, రాజేందర్, బాబు, రాములు, వెంకట్‌రెడ్డి, బండారి బాల్‌రెడ్డి, మందాటి దేవేందర్ యాదవ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రెండోసారి 'బండి' గెలుపు ఖాయం



ఎల్లారెడ్డిపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఎల్లారెడ్డిపేట: నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించాలని రెండోసారి బండి సంజయ్‌కుమార్ ఎంపీగా గెలుపొందడం ఖాయమని బీజేపీ జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని కిష్టంపల్లి, కిషన్‌దాస్‌పేట, రాగట్లపల్లి, నారాయణపూర్, కోరుట్లపేట, బండలింగంపల్లి, దుమాల, వెంకటాపూర్‌లో సోమవారం ఎంపీ బండి సంజయ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, నాయకులు నంది నరేశ్, మినహాజ్ ఖాన్, సత్యంరెడ్డి, లక్ష్మారెడ్డి, కిరణ్‌నాయక్, రామచంద్రం, గణేశ్, శ్రీశైలం, రామచంద్రా రెడ్డి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పలుగ్రామాల్లో బైక్‌ర్యాలీ

కోనరావుపేట: ఎంపీగా బండి సంజయ్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని పలుగ్రామాల్లో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు గొట్టే రాంచంద్రం ఆధ్వర్యంలో పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు, మండల ఇన్‌చార్జి చంద్రశేఖర్, నాయకులు బొల్లారం తిరుపతి, వెలిశాల రవి, మోత్కు మోహన్, జింక వెంకటి, బైరగోని సురేశ్, బెంద్రపు శ్రీనివాస్ రెడ్డి, ఆకుల నాగరాజు, ఇస్తారి ప్రవీణ్, రేణుక, శంకర్ బూత్ అధ్యక్షుడు, శక్తికేంద్రం ఇన్‌చార్జిలు జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం దగ్ధం

తంగళ్లపల్లి: మండలంలోని బద్దెనపల్లికి చెందిన ఆసాని వెంకట్‌రెడ్డికి చెందిన పొలంలో సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పశుగ్రాసం దగ్ధమైంది. గతేడాది కూడా షార్ట్ సర్క్యూట్‌తో పశుగ్రాసం దగ్ధమైనట్లు వెంకట్‌రెడ్డి తెలిపాడు.